## ఆటో డ్రైవర్ వి.... ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి..

- కబ్జాల నాగరాజు..నీ అక్రమాల లెక్క తేలుస్తాం..
- నీ కబ్జాలు, దందా వల్లనే బీఆర్ఎస్ పతనం అయింది
- అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..?
- బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై కాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్



5

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 04 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# మిర్చి క్వింటాకు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించాలి



- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలి
- ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- పోతినేని, తాతా మధు, భాగం డిమాండ్
- అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ధర్నా

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పతనమైన ధర తో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని, ఆహార పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి, మిర్చి క్వింటా కు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి అని, ఖమ్మంలో మిగతా 2లో..

## ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చెయ్యాలి

- మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలి
- కనీస మద్దతు ధర క్వింటా కు రూ 25వేలు ప్రకటించాలి
- గిరిజన రైతులకు అండగా నిలవాలి..
- మాజీ ఎమ్మెల్యే డా.చంద్రావతి డిమాండ్
- రైతు ధర్నాతోనైనా ప్రభుత్వంలో కదలిక రావాలని హితవు

3



## వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి




4

## ఫలించిన దశాబ్దాల కల

- ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రులు మంజూరు
- మధిర నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానున్న అత్యున్నత వైద్య సేవలు
- ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి 22 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం

4

## టీజీఓ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

3



## తిరుమలాయపాలెం మండలంలో దయాకర్ రెడ్డి పర్యటన

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న ఓ జంటను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమ



ంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామ కృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, మాచర్ల నాగరాజు, వారా నాగరాజు, మద్దినేని వారినాథ్, తోట వెంకట్, వాసు, చింతకాయల యశ్వంత్, మాచర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి ధన్యవాదాలు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ క్రమశిక్షణ గల వీర సైనికుడిగా సిపిఎం పార్టీలో అహర్నిశలు పనిచేసిన కామ్రేడ్ జాన్ వెస్లీ సేవలను గుర్తించి సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఎన్నిక చేయడం హర్షణీయం సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీకి దళితుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హసేన్ పేర్కొన్నారు జాన్ వెస్లీ గారిని ఈరోజు సూర్యాపేటలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి భారత రాజ్యాంగం పుస్తకం బహూకరించి శుభాకాంక్షలు తెలిపినారు సన్మాన కార్యక్రమంలో కెవిపిఎస్ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల్ల అఖిల్ సిపిఎం పార్టీ నాయకులు మట్టిపెల్లి సైదులు కోట రమేష్ తదితరులు ఉన్నారు.

# మిర్చి క్వింటాకు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించాలి

(మొదటిపేజీ తరువాయి..)




మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు, శాసన మండలి సభ్యులు తాతా మధు మాట్లాడు తూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు తెలంగాణ రాష్ట్రం లో అగ్రస్థానంలో ఉండటం తోపాటు నాణ్యమైన మిర్చి దిగుబడులు సాధించిన రైతులు మార్కెట్లో ధరలు లేక పోవడం తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. ఖమ్మం మిర్చి మార్కెట్ సమీప జిల్లాలో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణం లో మిర్చి పంట సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. మిర్చి పంట ను ఆహార పంటల జాబితాలో చేర్చి మిర్చి క్వింటా కు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులు అధిక సంఖ్యలో కౌలు రైతులు ఉన్నారు అని పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో ఇప్పటికే నాలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని, రైతుల ఆత్మహత్యలు నివారణ చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. మిర్చి ఎగుమతులు ద్వారా ఇప్పటి వరకు విదేశీ మారక ద్రవ్యం పొందిన కేంద్ర ప్రభుత్వం కష్టం లో ఉన్న మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, పురుగుమందులు పై 18 శాతం , ఎరువులు పై 5 శాతం జిఎస్టి వసూలు చేస్తున్న ప్రభుత్వాలు రైతులు సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు, ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు, రైతులు సమస్యలు పరిష్కారం కోసం రైతులు ఉద్యమం రాజకీయాలకు అతీతంగా ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, బాణోతు చంద్రావతి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, తాతా భాస్కరరావు, చింతనిప్పు చలపతిరావు, వాసిరెడ్డి ప్రసాద్ ఎస్ కె మీరా, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డపాటి రమేష్, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు వివిధ రైతు సంఘాల నాయకులు అడపా రామకోటయ్య, లాకవత్ గిరిబాబు, పగడాల నాగరాజు, చుంచు విజయ్,బొమ్మెర రాంమూర్తి, పాసంగుల చంద్ర రావు, మిడికంటివెంకటరెడ్డి, భాగం ప్రసాద్, శీలం సత్యనారాయణ రెడ్డి,తాళ్ళపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ,గోడవర్తి నాగేశ్వరరావు,బిక్కసాని గంగాధర్, సుదర్శన్ రెడ్డి , వత్సవాయి జానకి రాములు, తుళ్ళూరు రమేష్, ఉపేందర్, బిగి రమేష్, ముత్యాల సత్యనారాయణ, దేరగుల బ్రహ్మం, పాశం అప్పారావు,దొడ్డపనేని కృష్ణార్జున్ రావు,గుండా సత్యనారాయణ రెడ్డి, సకినాల శ్రీనివాసరావు, ఉపేందర్, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల స్థలాల జోలికొస్తే సహించం: సీపీఐ (ఎం)

**ఖమ్మం 3 టౌన్, కెరటం న్యూస్**





రఘునాథపాలెం మండలంలోని శివాయి గూడెం కొత్త కాలనీ సమస్యలుపరిష్కరించాలని, మరియు 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా చౌక్ నుంచి ప్రదర్శనగా బయలుదేరిన ఇళ్లసలాల బాధితుల ను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. ముట్టడికి వచ్చిన సిపిఎం శ్రేణులు, ప్రజలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నుండి లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు మరియు కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇళ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల జోలికి వస్తే సహించబోమని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని ఈ కాలనీలో పేదల ఇళ్ల స్థలాల బై బ్యాక్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకో వాలన్నారు. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాలను గుంజుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఆటంకాలు కల్పించవద్దని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ అనేక దఫాలుగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే గతంలో ఖమ్మం నగరంలోని పేదలకు రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం రెవిన్యూ లో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. 15 సంవత్సరా లు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరానికి అతిసమీపాన ఉన్న రఘునాథపాలెం మండలంలో పేదలకు కరెంటు లేకుండా నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారని వారు తెలియజేశారు. వెంటనే కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, షేక్ నాగుల్ మీరా, డివిజన్ నాయకులు షేక్ సైదులు, యర్రా రంజిత్, గుగులోత్ కుమార్, కూరపాటి శ్రీనివాస్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చెయ్యాలి

- మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలి
- కనీస మద్దతు ధర క్వింటా కు రూ 25వేలు ప్రకటించాలి
- గిరిజన రైతులకు అండగా నిలవాలి..
- మాజీ ఎమ్మెల్యే డా.చంద్రావతి డిమాండ్
- రైతు ధర్నాతోనైనా ప్రభుత్వంలో కదలిక రావాలని హితవు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు రోడ్డున పడుతున్నారనీ, వారి సంక్షేమాన్ని గాలికి వదిలారని రైతుబంధు, రుణమాఫీ, గిట్టుబాటు ధరలు పూర్తి స్థాయిలో అందక రైతులు అనివార్యంగా అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వైరా మాజీ శాసన సభ్యురాలు, బీఆర్ఎస్ నాయకురాలు డా.బాణోత్ చంద్రావతి విమర్శించారు. ప్రభుత్వం రైతుల ధర్నాతోనైనా కళ్లు తెరిచి రైతులకు సంక్షేమాన్ని అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి డిమాండ్ చేశారు. మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలనీ, కనీస మద్దతు ధర క్వింటా కు రూ 25 వేల రూపాయలు నిర్ణయించాలనీ, కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కు కృషి చేయాలనీ, గిరిజన రైతాంగానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి గిరిజన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డా.చంద్రావతి డిమాండ్ మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి సాగు అవుతుందనీ, మిర్చి రైతులకు వైరస్, తెగుళ్లు, నల్లి మూలంగా నష్టం జరిగిందనీ, మరోవైపు మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని డా.చంద్రావతి అన్నారు. అంతర్జాతీయ ఎగుమతులు పై ఆధారపడి మిర్చి సాగు చేయాల్సి వచ్చిన నేపథ్యంలో అంతర్జాతీయ ఎగుమతులు ఎగుడు దిగుడు పై రైతులకు సరైన అవగాహన లేకపోవడం, నూతన వైరస్, తెగుళ్లు, వాతావరణ మార్పులు మూలం గా సంభవిస్తున్న నష్టం , సరైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ధరల నియంత్రణ లేకపోవడం రైతులను బలితీసుకుంటున్న పరిస్థితుల్లో సమగ్ర మిర్చి సాగు విధానం రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అన్ని, మిర్చి పంట ను ఆహార పంట గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి కింటాకు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని , ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు కు ప్రత్యేక కృషి చేయాలని డా. చంద్రావతి కోరారు.

## సహచర ఎంపీలను సత్కరించిన ఎంపి రవిచంద్ర



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు బీద మస్తాన్ రావు,సుభాశిష్ కుంతియాలను శాలువాలతో సత్కరించారు.ఎంపీ రవిచంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మస్తాన్ రావు,ఒడిషా నివాసి కుంతియా లు రాజ్యసభ సభలో సహచర సభ్యులు.సోమవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు.

## అవినీతి రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

- పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని రెవెన్యూ శాఖలో అవినీతి, అక్రమాల బాగోతం గురించి గత నెలరోజుల నుండి వరుస కథనాలు ప్రచురిస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుండా, సస్పెండ్ చేయకుండా వేడుక చూస్తున్నారని సింగరేణి రెవెన్యూ కార్యాలయంలోనే విధులు నిర్వహించడం వెనక ప్రజాప్రతినిధుల అండదండలు బాగానే ఉన్నట్లు తెలుస్తుంది. అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నా రని ఆయన అంటూ ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా పట్టాలు, పాస్ పుస్తకాలు జారీ చేస్తున్న అవినీతి అధికారులను సస్పెండ్ చేయకుండా అడ్డుపడుతున్న రాజకీయనాయకులు ఎవరో కూడా తెలాలి, ఇలాంటి ఘటనలు పునరావు తం కాకుండా ఏజెన్సీ ప్రాంతంలో దళితులకు, గిరిజనులకు అన్యాయం జరగకుండా నాన్ ట్రైబ్స్ కు పట్టాలు వరుసగా జారీ చేస్తున్న వారిని క్షమించరాదు. వారిని వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ పూలే అంబేద్కర్ యువజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం. యువజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు కూడా సిద్ధమవుతామని రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యనారాయణ, రాములు, నెహ్రూ, వెంకట్, రాము, దళిత సంఘ నాయకులు తెలిపారు.

# టీజీఓ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను శ్రీ ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ గారు, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ గారు, కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ గారు కార్యదర్శి మోదుగు వేలాద్రి గారు ట్రెజరర్ కే శేషు ప్రసాద్ గారు హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ గారు ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు గారు హాజరయ్యారు. మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్ణ, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ వి.... ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి..

- కబ్జాల నాగరాజు..నీ అక్రమాల లెక్క తేలుస్తాం..
- నీ కబ్జాలు, దందా వల్లనే బీఆర్ఎస్ పతనం అయింది
- అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..?
- బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై కాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం... నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం... కేవలం ఆటో డ్రైవర్గా జీవనం ప్రారంభించిన నీవు వందల కోట్లలో ఎలా సంపాదించగలిగావు... చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది... ఆనాడు అధికారం ఉందన్న మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. గట్టయ్య సెంటర్లో 500 గజాల స్థలం ఆక్రమించి 57వ డివిజన్లో ఏడు కోట్ల విలువ చేసి అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి పంచాయతీ కోసం వచ్చిన ఓ పబ్లిక్ స్కూల్ కు చెందిన వ్యక్తి వద్ద నుండి 1000 గజాలు కాజేసిన చరిత్ర నీది. ఎన్ ఎస్ పీ శివాలయం నిర్మాణం పేరుతో రూ. 70 లక్షలు వసూలు చేసి అన్యాయంగా సంపాదించిన హీనమైన జీవితం నీదనే విషయం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతాం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిన్ను కబ్జా కోరుగా గుర్తించి కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని విమర్శించారు. సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భూమిని కాజేసి కటకటాల పాలైన హీనమైన చరిత్ర నీది అని విమర్శించా రు. నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు. ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చా రు. రాంబాయి అనే మహిళ ఇంటి విషయం గతంలోనే ప్రెస్ క్లబ్లో మేము ప్రెస్ మీట్ పెట్టాం, వాస్తవాన్ని వివరించామని తెలిపారు. పగడాల నాగరాజు అపార్ట్మెంట్ విషయంలో సీరియస్గా పని చేస్తుంటే దానిని తప్పుదోవ పట్టించేందుకు నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. నేను కారులో తిరుగుతుంటే నువ్వు ఆటో తొలుతున్నావ్, నా ఇంటికి వచ్చి రెండు వేలు తీసుకుంది నువ్వు కాదా అని గుర్తు చేశారు. సుపారి డబ్బులు తీసుకుని హత్యలు చేసింది నువ్వు, నన్ను రౌడీ షీటర్ అంటావా..? అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ కుటుంబాన్ని ఆదుకోవాలి



**చింతకాని, కెరటం న్యూస్**

చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఆర్ ఝాన్సీ అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ. 10 లక్షలు ఎక్స్ గ్రే షియా ఇవ్వాలని కుటుంబ సభ్యులలో అర్హతను బట్టి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,మట్టి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు అందించాలని తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ 1 యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వి కృష్ణారావు ప్రధాన కార్యదర్శి సందీప్ జాయింట్ సెక్రెటరీ నిర్మల జ్యోతి సభ్యులు సరోజినీ దేవి, సైదుల, లలిత కుమారి, సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

## రూ.22 కోట్ల వ్యయంతో... 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు

- హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుత్ శాఖల మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. మధిర నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి తో తాజాగా ముదిగొండ కేంద్రంగా 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే హామీని నెరవేర్చారు. అందులో భాగంగానే నేడు రూ.22 కోట్ల వ్యయంతో 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెం.65 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ముదిగొండ మండల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఆసుపత్రిని మంజూరు చేయించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్‌ను పరిశీలించిన మంత్రి తుమ్మల



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం గ్రామం వద్ద గల దుమ్ముగూడెం ఆనకట్టను అశ్వాపురం మండలంలో బిజీ కొత్తూరు గ్రామం వద్ద గల సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో తో పాటు పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ,శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు , జారే ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల పంపిణీ లో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు గా ఉందన్నారు. తెలంగాణకు నీటి కేటాయింపులు పై కేంద్ర జలశక్తి మంత్రి ని కలిసేందుకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ కి వెళ్ళారన్నారు, దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు, సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ల నుండీ గోదావరి జలాలను. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయనైనది,రేపటికి గొదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు చేరుతాయని అన్నారు, రాజీవ్ కెనాల్ భూములు ఇచ్చిన రైతులకు చెక్కులు అందించడం జరుగుతుందని అన్నారు.. ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్ కు ఆయకట్టు స్థిరకరణకు నీళ్లు ఇవ్వడాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగావైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాయల రవన్న ఓ విలువైన సిద్ధాంత గ్రంథం...

- **మార్చి 9న రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి**
- **ఖమ్మంలో మహా సభను జయప్రదం చేయండి**
- **ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపు**

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**



మిత, అతి వాదాలకు వ్యతిరేకంగా ప్రజాపంథాకై పోరు సలిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను రఘు అన్న మెమోరియల్ ట్రస్ట్ మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రవన్న మిత్రులు ప్రజాస్వామిక వాదులు మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, కామ్రేడు రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, ఆ తర్వాత న్యూడెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని ఆయన తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడని ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించాలని ఆయన తెలిపారు. ఆనాడు పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు, వాటిని నిలబెట్టుటకు శత్రుదాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని, నిలబెట్టడానికి తన జీవితాన్నంతా రంగరించికృషి చేశాడని, అలానే మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రకృషి చేశాడని ఆయన తెలిపారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డివీకే,వివిల నాయకత్వంలో అతివాద, అవకాశవాద పంథా కు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందని, సరైన ప్రజా పంథా కోసం విప్లవో ద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన యోగం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని ఆయన తెలిపారు ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రవన్న దృఢంగా నిలబడ్డాడని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటీతం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథా కు రాజకీయ సైద్ధాంతిక, నిర్మాణ గుర్తింపును తెచ్చారని ఆయన తెలిపారు. 13 సంవత్సరాల సమీక్షలో కానీ, 20 సంవత్సరాల సమీక్షలో గాని జరిగిన తప్పుల నుంచి నేర్చుకొని విలువైన పాటలతో ప్రజా పంథాలో పట్టాలెక్కించే వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రవన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుర్రం అచ్చు య్య మాట్లాడుతూ, 1969 లో రవన్న డిగ్రీ ని వదిలేసి, ఎస్ఎఫ్ లో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు పనిచేస్తూ ఆ తరువాత 1970,72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడని, 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరుడయ్యాడని ఆయన తెలిపారు. నిజామాబాదు నుంచి తూర్పుగోదావరి దాకా ఏజెన్సీ, మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి, పట్టుదల, మెలకువ ఉద్యమాన్ని న్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనదని ఆయన తెలిపారు. కామ్రేడ్ రవన్న 1969 70 ప్రాంతంలో ఆనాడు చార్మజుందార్ లైన్లో కొంత కాలం పనిచేశారని ఆ తర్వాత 1972 నాటికి ఆచరణ క్రమంలో దానిని అతివాద పంథాగా గుర్తించాడని ఆయన తెలిపారు. ఆ పంథా నుంచి బయటకు వచ్చి ప్రజా పంథాలో విప్లవోద్యమ నిర్మానం జరగాలని భావించి, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రామ నర్సయ్య, గడ్డం వెంకటరామయ్య తదితరులతో కలిసి పనిచేయడం ఆరంభించాడని ఎక్కువకాలం ఏజెన్సీ బాధ్యతలే తీసుకున్నాడని తెలిపారు. రవన్న మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి పుసులూరు నరేందర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నేడు సమాజంలోని అన్ని రంగాల్లో పెట్టుబడి నియంత్రిస్తుందని, సరుకుల మార్కెట్ సమాజాన్ని, మనుషుల మస్తీష్కాలను ముంచి వేస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో పెట్టుబడుతారు ప్రశ్నించే వారిని లేకుండా చేస్తున్నదని ఆయన తెలిపారు. ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలునిర్వహించమని,కరోనా కాలంలో 300 కుటుంబాలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను, వరద బాధితులకు బియ్యం బట్టలను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. రగన్న స్మారకోపన్యాసాలలో ప్రసంగపాఠాలుంటా యని, ఫాసిజం వర్గ వైరుద్యాలు అంశంపై విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు టి రమేష్ పట్నాయక్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగయ్య అధ్యక్షత వహిస్తారని, మను స్మృతి మార్కెట్ సంస్కృతి అంశంపై సీనియర్ సంపాదకులు కే సతీష్ చందర్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే రమ అధ్యక్షత వహిస్తారని, రఘు అన్న జీవితము సైదాంతిగా కృషి అనే అంశంపై మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామ చందర్ ప్రసంగిస్తారని, రవీంద్ర మెమోరియల్ ట్రస్టు జిల్లా చైర్మన్ గుర్రం అచ్చుయ్య అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు.కనుక, మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే రవన్న 9వ వర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య సివై పుల్లయ్య ఆవుల అశోక్, ఏ వెంకన్న, బందెల వెంకయ్య, పార్టీ జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు టీ ఝాన్సీ,కె శ్రీనివాస్, ఎన్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి



**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసి డిపార్టుమె ంట్కు మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డ్కెరెక్టర్ విబి కమలాసన్రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి,వకాగజ్నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణలో ఎక్సైజ్శాఖ పట్టుకుంటున్న గంజాయిలో 90 శాతం గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జి ల్లాలో పట్టుకోవడం అనందంగా ఉందన్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుందని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలం టే భయం వేస్తుందని అన్నారు. గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జీషీట్స్ రాయాలని సూచించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్సను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గురికి, అపరేషన్ ధూల్పేట్లో భాగంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో డ్కెరెక్టర్తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్రెడ్డి అసిస్టేంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్లు తిరుపతి, కరమ్చంద్ పాల్గొన్నారు. ఏ సి గణేష్, సీఐ రహిమ్ఉన్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్ లను డ్కెరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



## మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- **మహిళా రక్షణ, సంక్షేమంకు బడ్జెట్ పెంచాలి... ఐద్వా డిమాండ్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఖమ్మం సుందరయ్య భవన్లో సంఘం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ 1857 మార్చి 8న న్యూయార్క్ నగరంలోని బట్టలు మిల్లులో పనిగంటలు తగ్గించాలని, ఓటు హక్కు కల్పించాలని, వారానికి ఒక్కరోజు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది మహిళలు పోరాడారు. ఆకలి కడుపులతో పనిచేయడం కన్నా పోరాడుతూ చనిపోవడం మేలు అనే నినాదంతో మహిళలు కదిలి నూలు మిల్లు యాజమాన్యాన్ని ఎదిరిస్తున్న క్రమంలో తలుపులు మూసి యాజమాన్యం జరిపిన కాల్పుల్లో 13- 25 సంవత్సరాల వయసున్న యువతులు 146 మంది చనిపోయి ఈ దినోత్సవం ఏర్పాటుకు నాంది పలికారని ఆ పోరాటంతో మహిళలు ఎనిమిది గంటల పని దినాన్ని, ఓటు హక్కును సాధించుకున్నారనిఆమె అన్నారు. నాటినుండి మహిళా హక్కుల దినంగా కూడా ప్రకటించుకున్నారని ఆమె గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి కూడా మార్చి 8 ని అంతర్జాతీయ దినోత్సవం గా ఆమోదించింది. నాటినుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా మహిళలు మార్చి 8న జరుపుకుంటున్నారు. కానీ భారత దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలను వందల సంవత్సరాలు వెనక్కి పంపించే ప్రయత్నం మనుధర్మ శాస్త్రం అమలు, సాంప్రదాయాల పేరుతో మహిళలను రెండవ తరగతి పౌరులుగా చూస్తూ వంట ఇంటికే పరిమితం చేసే ప్రయత్నం బిజెపి చేస్తుంది దీనికి వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తి తోటి పోరాడాలని మహిళల కు శ్రీ సరళ గారు పిలుపునిచ్చారు నేడు కార్పొరేట్ల ప్రయోజనం కోసం 12 గంటల పని విధానాన్ని బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెచ్చిందని ఆమె విమర్శించారు. ఒక వైపు పెరిగిన ధరలతోటి, చాలీచాలని వేతనాలతోటి, పౌష్టి ఆహారం లోపంతోటి నూటికి 54 శాతం మంది వ్యవసాయ కూలీ మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని 25% చిన్న పిల్లలకు పౌష్టికాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నారని వీరి ఆరోగ్యం, సంక్షేమం, కోసం బడ్జెట్ పెంచాల్సిన కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో కూడా ఆహార భద్రతకు,సంక్షేమానికి బడ్జెట్ తగ్గించిందని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ జిల్లా నాయకురాలు పి నాగ సులోచన, పిప్రభావతి, సుమతి , జి రజిత, కే అమరావతి, ఎండి మెహ్రూనీస బేగం, బెల్లం లక్ష్మి, టి కృష్ణవేణి, జాజిరి జ్యోతి ,కుమారి, సునీత, రమ, నాగమణి, దొండేటి సుగుణమ్మ, మంగతాయి, భాగం అజిత కోలేటి అరుణ, కే ఉమావతి, నందిపాటి పావని, ఎం పద్మ పాల్గొన్నారు.

